



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 8, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఒక్కరాత్రిలోనే వినాశనం...
# ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు!



## ఇరాన్‌పై అమెరికా తీవ్ర హెచ్చరికలు

"నాగరికతను నాశనం చేస్తాం" అంటూ ట్రంప్ వ్యాఖ్యలు

వాడని టూల్‌కిట్ వాడతామన్న ఉపాధ్యక్షుడు వాన్స్

అణ్వాయుధాల భయంపై శ్వేతసౌధం స్పష్టీకరణ

హర్మూజ్ జలసంధిపై ఉద్రిక్తత మరింత పెరుగుతోంది

ఇజ్రాయెల్ దాడులతో యుద్ధ వాతావరణం తీవ్రమైంది

మానవహారాలుగా నిలవాలని ప్రజలకు ఇరాన్ పిలుపు

పశ్చిమాసియాలో ఉత్కంఠ తారాస్థాయికి

టెహ్రాన్, దుబాయ్, వాషింగ్టన్: దాడులు, ప్రతిదాడులు, గడువులు, హెచ్చరికలు, సడలింపులు ఇలా అనేక పరిణామాల మధ్య ఆరు వారాలుగా కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇప్పుడు పతాక స్థాయికి చేరుకున్నాయి. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు బుధవారం తెల్లవారుజామున ముగియగా, చివరి క్షణం వరకు ఇరాన్ ఎలాంటి రాజీకి సిద్ధం కాలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, హర్మూజ్‌ను తెరచి ఒప్పందానికి రాకపోతే ఒక్కరాత్రిలోనే ఇరాన్ నాగరికత అంతరించిపోతుందని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా అధ్యక్షుణ్ని ఉన్మాదిగా అభివర్ణిస్తూ, తమ దేశం ఎలాంటి ఒత్తిడికీ లోబడదని స్పష్టం చేసింది. కాల్పుల విరమణకు సంబంధించిన ఎలాంటి సంకేతాలు ఇవ్వకుండా యుద్ధాన్ని కొనసాగించేందుకు సిద్ధమని ప్రకటించింది. ఇదే సమయంలో అమెరికా దాడులను ఎదుర్కొనేందుకు కీలక మౌలిక సదుపాయాల చుట్టూ ప్రజలు మానవహారాలుగా నిలవాలని పిలుపునిచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక మోహరింపు కొనసాగుతూనే ఉంది. అదనంగా వేలాది సైనికులను తరలిస్తున్నట్లు సమాచారం వెలువడుతోంది. యూఎస్ఎస్ జార్జ్ డబ్ల్యూ బుష్ విమాన వాహక నౌకతో పాటు డిస్ట్రాయర్ నౌకలు కూడా గల్ఫ్ వైపు కదులుతున్నాయి. ఈ కదలికలు భూతల దాడుల అనుమానాలకు

(మిగతా 2వ పేజీలో)



## యాసంగిలో 90 లక్షల టన్నుల
## ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 8,251 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సన్నరకాలకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్



## నేల బలం పెంచితేనే దిగుబడి

ఎరువుల్లో శాస్త్రీయ విధానం తప్పనిసరి : మంత్రి తుమ్మల

భూసార పరీక్షలతోనే సరైన ఎరువుల వినియోగం

నేల స్వభావానికి అనుగుణంగా పంటల నిర్వహణపై దృష్టి



# కేరళ పోరు స్థానికమే...
# తెలంగాణతో పోలికలకు తావులేదు!

## యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్యే అసలు సమరం: సీఎం రేవంత్

తెలంగాణకు రండి... అభివృద్ధి చూడండి అంటూ సవాల్

విజయన్ పాలనకు ముగింపు సమీపమని ధ్వజం

మోదీ--విజయన్‌ల మధ్య అవగాహన ఆరోపణలు

లేఖల రూపంలో ముదిరిన రాజకీయ యుద్ధం

ఆర్థిక సూచీల్లో తెలంగాణ ముందంజలో ఉందని స్పష్టం

అవినీతి ఆరోపణలపై విజయన్‌ను నిలదీత

హైదరాబాద్: కేరళలో జరుగుతున్న ఎన్నికలు తెలంగాణతో పోల్చుకునే పోరు కాదని, అవి పూర్తిగా ఆ రాష్ట్రంలోని యూడీఎఫ్, ఎల్డీఎఫ్‌ల మధ్యే జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వాస్తవాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గుర్తించాలన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సందేహాలుంటే స్వయంగా వచ్చి పరిశీలించాలని సవాల్ విసిరారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవలం, మాలవిక్కర, పతానపురం నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ యూడీఎఫ్ అభ్యర్థులకు మద్దతు కోరిన సీఎం, అక్కడి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి మోడల్‌పై ధైర్యంగా ఆహ్వానం పలికారు. కేరళ సీఎం మాత్రమే కాదు, కమ్యూనిస్టు పార్టీ నేతలు కూడా తెలంగాణకు వచ్చి రాష్ట్రంలోని ఏ మూలకైనా వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని, వారికి అతిథులుగా అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. కేరళలో ప్రస్తుత పాలన వైఫల్యానికి ప్రతీకగా నిలిచిందని, పదేళ్ల పాలనలో ప్రజలకు ఆశించిన ఫలితాలు అందలేదని సీఎం విమర్శించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు చేసిన కృషిని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ఆ దిశలో వెనుకబడిందన్నారు. విజయన్ పాలన ముగిసే సమయం ఆసన్నమైందని, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ అధికారంలోకి వస్తుందని విశ్వాసం

(మిగతా 2వ పేజీలో)



## నెక్నాంపుర్, జవహర్‌నగర్ భూములపై
## వివరాలు కోరిన సుప్రీంకోర్టు

4 వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశం

మార్కెట్ విలువ, ప్రస్తుత స్థితిపై పూర్తి నివేదిక సమర్పణకు సూచన

ప్రభుత్వ భూముల కేటాయింపుపై ప్రశ్నించిన ధర్మాసనం

నామమాత్రపు ధరలకు కేటాయింపులపై పిటిషన్

ఎకరా విలువపై కోర్టులో చర్చ... ఆశ్చర్యం వ్యక్తం చేసిన న్యాయమూర్తులు

2002, 2010 జీవోలను ప్రస్తావించిన వాదనలు

భూముల విలువ వేల కోట్లకు చేరిందన్న అంచనాలు

దిల్లీ : ఉమ్మడి రాష్ట్ర కాలంలో ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన 155 ఎకరాల భూములపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్‌లోని నెక్నాంపుర్, జవహర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న ఈ భూముల ప్రస్తుత పరిస్థితి, మార్కెట్ విలువ, అక్కడ నివసిస్తున్న వారి సంఖ్య వంటి వివరాలను

(మిగతా 2వ పేజీలో)

# భూముల స్వాధీనం..
# ఇళ్ల కూల్చివేతలే లక్ష్యమా?

రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

పరిగి భూబాధితులకు మద్దతుగా వెళ్లిన నేతల అడ్డుకట్ట

మాజీ మంత్రుల అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు

శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గంటల పాటు నిర్బంధం

హామీలు అమలు చేయలేదంటూ కాంగ్రెస్‌పై ఆరోపణలు

పేదల భూముల స్వాధీనం పేరుతో దోపిడీ ఆరోపణలు

ప్రతిపక్షాలపై కేసులతో అణచివేత అంటూ విమర్శలు

భూవివాదాలపై రాజకీయ వేడి మరింత పెరుగుతోంది



శంషాబాద్ : రాష్ట్రంలో వ్యవసాయ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం, పేదల ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ లక్ష్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో భూబాధితులకు మద్దతు తెలిపేందుకు మంగళవారం మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇతర నేతలతో కలిసి హరీశ్‌రావు పరిగి వెళ్లేందుకు

(మిగతా 2వ పేజీలో)




## నిర్బంధాలతో భయపెట్టలేరు.. రైతుల పక్షాన
## పోరాటం కొనసాగుతుంది: కేటీఆర్

పరిగి ఘటనపై కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఆగ్రహం

భూసేకరణ బాధితులను పరామర్శించడమే నేరమా? అంటూ ప్రశ్న

బీఆర్ఎస్ నేతల అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శ

'పిరికిపంద చర్యలు' అంటూ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణ ఉద్యమం నుంచి అరెస్టులు కొత్త కాదన్న కేటీఆర్

రైతుల అనుమతి లేకుండా భూసేకరణ ఆపాలంటూ డిమాండ్

ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో బలవంతపు చర్యలపై అభ్యంతరం

హైదరాబాద్: పరిగి నియోజకవర్గంలో భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా తప్పుబడుతూ, ఇవి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్లే ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం తన అసహనాన్ని బయటపెడుతోందని ఆరోపించారు. పరిగి ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)

# పవన్ పాల్చం జన్మదినం.. నిరుపేద చిన్నారులకు అల్పాహారం!

## ప్రతి ఒక్కరూ పుట్టినరోజు నాడు నలుగురి కడుపు నింపేలా చూడాలి - కపిల్ కుమార్ అగర్వాల్





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు పవన్ పాల్చం జన్మదినం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లల కోసం అనాథ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, స్నేహితుల పార్టీలు, దుబారా ఖర్చులు చేస్తూ వేలాది రూపాయలు వృధా ఖర్చులకు ఉపయోగిస్తారని, నిజమైన పుట్టినరోజు చేసుకోవాలంటే తమ పుట్టినరోజు నలుగురి కడుపునిండా అన్నం పెట్టాలని వారి ఆశీర్వాదాలు మన జీవితంలో పలుస్తాయని తెలిపారు. పవన్ పాల్సన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రసాద వితరణ కార్యక్రమంలో అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సునీల్ ధారడే, పాక సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు


# నెక్నాంపుర్, జవహర్‌నగర్ భూములపై వివరాలు కోరిన సుప్రీంకోర్టు



నాలుగు వారాల్లోపు అఫిడవిట్ రూపంలో సమర్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ అంశంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. విలువైన ప్రభుత్వ భూములను తక్కువ ధరలకు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ పిటిషనర్ మానెక్ ఓమిమ్ దేబరా ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది పి. మోహిత్‌రావు వాదనలు వినిపిస్తూ, పారదర్శకత లేకుండా సహజ వనరులను ప్రభుత్వం కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. 2010లో ఎకరాకు సుమారు రూ.10 కోట్ల విలువ ఉన్న భూమిని కేవలం రూ.3 లక్షలకే కేటాయించారని ఆయన కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇదే తరహా కేటాయింపులను గతంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, న్యాయమూర్తులకు ఇచ్చిన సందర్భంలో సుప్రీంకోర్టు తిరస్కరించిందని గుర్తుచేశారు. దీనికి ప్రతిగా సెక్రటేరియట్ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ తరఫు న్యాయవాది వీఎన్ఎల్ సింధూరా స్పందిస్తూ, భూములను 2002లోనే కేటాయించారని, 2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో అప్పటి మార్కెట్ విలువను పేర్కొన్నట్లు తెలిపారు. అదే విలువను 2010లో జారీ చేసిన ఉత్తర్వుల్లో కూడా పునరుద్ఘాటించారని చెప్పారు. పిటిషనర్ 2010 ఉత్తర్వులను సవాల్ చేస్తూనే, అదే విలువ ఉన్న 2003 ఉత్తర్వులను ప్రశ్నించలేదని పేర్కొన్నారు. ఇంకా సీనియర్ న్యాయవాది గీతాలూథ్రా వాదనలు వినిపిస్తూ, భూముల అభివృద్ధి కోసం సొసైటీ మొదట రూ.3 కోట్లు చెల్లించడంతో పాటు మౌలిక వసతుల కోసం మరో రూ.9 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం భూముల స్థితిగతులపై పూర్తి వివరాలు అందుబాటులో లేవని తెలిపారు. సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక సమర్పిస్తామని కోర్టుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ పర్దీవాలా ప్రస్తుత మార్కెట్ విలువపై ప్రశ్నించగా, పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ ఎకరా విలువ సుమారు రూ.50 కోట్ల వరకు ఉండొచ్చని తెలిపారు. దీనిపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన ధర్మాసనం, మొత్తం భూమి విలువ ఎంత ఉంటుందో అడగగా సుమారు రూ.7,500 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో ఈ భూముల కేటాయింపు వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు సమర్పించబోయే అఫిడవిట్ ఆధారంగా ఈ వ్యవహారంలో తదుపరి చర్యలు ఏవీ ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# ఒక్కరాత్రిలోనే వినాశనం

బలం చేకూరుస్తున్నాయి. ట్రంప్ తన సోషల్ మీడియా వేదికలో చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలను మరింత పెంచాయి. హర్మూజ్‌ను తక్షణం తెరవాలని, లేకపోతే భారీ విధ్వంసానికి సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలు కూడా అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారి తీశాయి. ఇప్పటివరకు వినియోగించని సాధనాలను ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొనడం అణ్వాయుధాల వినియోగంపై ఆందోళనలకు కారణమైంది. అయితే వెంటనే శ్వేతసౌధం స్పందిస్తూ అణ్వస్త్రాల వినియోగం ఎలాంటి ప్రణాళికలో లేదని స్పష్టం చేసింది. ఇక యుద్ధరంగంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఖర్గ్ దీవిపై అమెరికా భీకర దాడులు జరపగా, ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌లోని వంతెనలు, రైల్వే నెట్‌వర్క్‌లపై దాడులు చేసింది. పలు ప్రాంతాల్లో ప్రాణనష్టం సంభవించినట్లు సమాచారం. అల్బోర్జ్ ప్రావిన్స్‌లో జరిగిన దాడిలో 18 మంది మృతి చెందగా, ఇతర ప్రాంతాల్లో మరో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ ప్రతిదాడులను కూడా కొనసాగిస్తోంది. సౌదీ అరేబియాపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించగా, వాటిని అక్కడి రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలో కింగ్ ఫాహత్ కాస్‌వే వంతెనను సౌదీ తాత్కాలికంగా మూసివేసింది. గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ అంశం చర్చనీయాంశమైంది. హర్మూజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి భద్రతామండలి తీర్మానం తీసుకువచ్చినా, రష్యా, చైనా వీటో చేయడంతో అది ఆమోదం పొందలేదు. భారత్ సహా అనేక దేశాలు దీనికి మద్దతు తెలిపాయి. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి తీవ్రంగా ఖండించారు. ఇదిలా ఉండగా, యుద్ధాన్ని నిలిపివేయడానికి దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య రాజీ సాధించేందుకు మధ్యవర్తులు కృషి



చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇరు దేశాల కఠిన వైఖరుల కారణంగా పరిష్కారం ఇంకా కనిపించడంలేదు. ఈ పరిణామాల మధ్య పశ్చిమాసియా ప్రాంతంలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రపంచవ్యాప్తంగా నెలకొంది. పరిస్థితులు అదుపులోకి వస్తాయా లేక మరింత తీవ్రమవుతాయా అన్నది ఇప్పుడు అంతర్జాతీయ సమాజం ఎదురుచూస్తున్న కీలక ప్రశ్నగా మారింది.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

## ఏపీలో పలుజిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

## ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వానలు పడే చాన్స్

తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులపాటు వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఒకవైపు మండుతున్న ఎండలు కొనసాగుతుండగా, మరోవైపు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ విభిన్న పరిస్థితులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బంగాళాఖాతంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, రాయలసీమ మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో పిడుగులు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇదే సమయంలో దక్షిణాంధ్రలో మాత్రం వడగాల్పుల తీవ్రత తగ్గలేదు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎండల ప్రభావం అధికంగా ఉండనుందని, ముఖ్యంగా మనుబోలు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ విభిన్న వాతావరణ పరిస్థితులు ప్రజలకు ఇబ్బందులు కలిగించే అవకాశముందని సూచించారు. తెలంగాణలో కూడా పలు జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఉండకూడదని అధికారులు సూచించారు. అత్యవసరం తప్ప బయటకు వెళ్లకుండా వాతావరణ పరిస్థితులను గమనించాలని చెప్పారు. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలు, ఆరబోసిన ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు మరింత మారే అవకాశముండటంతో అప్రమత్తతే రక్షణగా భావించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## భూముల స్వాధీనం.. ఇళ్ల కూల్చివేతలే లక్ష్యమా?

బయలుదేరారు. ముందస్తు సమాచారం మేరకు చేవెళ్ల జోన్ పోలీసులు అప్పా కూడలి వద్ద వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ సుమారు రెండు గంటల పాటు నిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాదాపు 900 రోజులు గడిచినా ఆ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. నిరుద్యోగులు, రైతులు, సాధారణ ప్రజలు ఇలా అన్ని వర్గాల ఆశలను ఈ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గ్రీన్ ఫీల్డ్ రోడ్లు, మూసీ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రభుత్వం పేదలకు చెందిన వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. భూబాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇదే విషయంపై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కూడా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తోందని, ప్రజా సమస్యలు మరియు అక్రమాలు వెలుగులోకి రాకుండా ఉండేందుకే ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రులను అరెస్ట్ చేయడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. మరోవైపు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, భూ దోపిడీని అడ్డుకునేందుకు వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం దుర్మార్గమని విమర్శించారు.

## నిర్బంధాలతో భయపెట్టలేరు.. రైతుల పక్షాన పోరాటం కొనసాగుతుంది: కేటీఆర్

తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా అని కేటీఆర్ ప్రశ్నించారు. రైతుల ఆవేదనను వినాల్సిన ప్రభుత్వం, వారికి అండగా నిలిచే నేతలపై ఆంక్షలు విధించడం సరైంది కాదని పేర్కొన్నారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌లను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించిన కేటీఆర్, నిరసనలతో ఎదుర్కోలేకపోతే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ప్రతిపక్షాన్ని అణగదొక్కే ప్రయత్నాలు చేయడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతుందని అన్నారు. ప్రభుత్వం తన వైఫల్యాలను దాచుకోవడానికే ఈ విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ నేతలకు అరెస్టులు, జైళ్లు కొత్త కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాడే క్రమంలో ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నామని, అయినా వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతామని, రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. పరిగి ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగుతున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. భూములను కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.

## యాసంగిలో 90 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక: మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్ : యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను విస్తృతంగా చేపట్టేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఈ సీజన్‌లో సుమారు 148 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని వ్యవసాయశాఖ అంచనా వేస్తుండగా, అందులో 90 లక్షల టన్నులను సేకరించేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా రాష్ట్రవ్యాప్తంగా 8,251 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఈసారి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో చెల్లింపులు జమ చేసేలా వ్యవస్థను బలోపేతం చేశామని చెప్పారు. ధాన్యం సేకరణలో ప్రధానంగా గన్నీ బ్యాగుల కొరత సమస్య తలెత్తకుండా ముందుగానే 16 కోట్లకు పైగా గన్నీ బ్యాగులను సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. సన్నరకాల ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్‌ను కూడా ప్రభుత్వం అందించనుందని వెల్లడించారు. దీంతో రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, వారి ఆదాయం పెరగడానికి ఇది దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలకు అనధికారికంగా ధాన్యం తరలింపులు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## హైడ్రా పనితీరుకు జాతీయ ఖ్యాతి..

### చెన్నైలోనూ అమలుకు సీఎండీఏ ఆసక్తి!

హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, నాలాల పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) పనితీరు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేపడుతున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని, తమ నగరంలో వరదల నివారణకు వినియోగించుకోవాలని చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఎండీఏ) ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు సీఎండీఏ ఉన్నతాధికారుల బృందం ఒకటి హైదరాబాద్‌లో పర్యటించి, హైడ్రా కార్యకలాపాలను అధ్యయనం చేసింది. ఈ ప్రశంసలకు తగ్గట్టుగానే హైడ్రా తన దూకుడును కొనసాగిస్తూ నగరంలో మరో భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో రూ.1,200 కోట్ల విలువైన 8 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం కబ్జాదారుల చెర నుంచి విడిపించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఖానామెట్‌లోని సర్వే నంబర్ 55లో ఉన్న ఈ అత్యంత విలువైన భూమిని కొన్ని ప్రైవేటు నిర్మాణ సంస్థలు ఆక్రమించుకుని, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాయి. దీనిపై అందిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్నారు. వెంటనే అక్కడి తాత్కాలిక నిర్మాణాలను కూల్చివేసి, స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆ భూమి చుట్టూ కంచె వేసి, ప్రభుత్వ ఆస్తి అని సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు. ఇటీవల చెన్నై నుంచి వచ్చిన సీఎండీఏ అధికారుల బృందం హైడ్రా పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు తెలిసింది. ముఖ్యంగా నాలాలు, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా అనుసరిస్తున్న వ్యూహాలపై వారు ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వారికి అమీర్‌పేట, ప్యాట్నీ నాలాల విస్తరణ పనుల పురోగతిని, వాటి ద్వారా వరద ముప్పును తగ్గించే ప్రణాళికలను వివరించినట్లు సమాచారం. హైడ్రా పనితీరు అద్భుతంగా ఉందని, ఈ మోడల్‌ను చెన్నైలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని సీఎండీఏ బృందం కొనియాడినట్లు తెలిసింది. 2024లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా అనతికాలంలోనే తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. చెరువులు, పార్కులు, నాలాలతో పాటు విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కవచంలా నిలుస్తోంది.



## 255 సర్వే రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి వినతి

### - 255 సర్వే నెంబర్ భూమిలో పోలీస్ బెటాలియన్ కేటాయింపును నిలిపివేయాలి- రైతు సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వే నెంబర్ గల భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయిస్తున్నారని బాధిత రైతులు, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి తో కలిసి హైదరాబాద్ లో ఎమ్మెల్యే నివాసంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారిని కలిసి 255 సర్వే రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలివేరు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి శీను, బిఆర్ఎస్ నాయకులు చిలువేరు కిష్టయ్య, చిలివేరు అంజయ్య, మెగావత్ నరసింహ, బానోతు బాలకిషన్, రైతులు చిలువేరు నరసింహ, లక్మ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా కేంద్రంలో సగరులకు భూమి కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ వినతి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా కేంద్రంలో సగరుల కోసం భూమి కేటాయించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వెంటనే జిల్లా కలెక్టర్ కు సూచన చేస్తూ లేఖ రాయడం జరిగింది. తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర గారితో కలిసి మంత్రికి వినతి పత్రం అందజేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దేవునూరి శ్రీనివాస్ సగర

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

### - మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధికేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

## ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సేవా కార్యక్రమాలు ఆపే ప్రసక్తేలేదు...

### హోప్ చైర్మన్ కొండ విజయ్కుమార్...



చందా నగర్ వార్త మిర్రర్ :తన పై పని గట్టుకుని ఎన్ని కుట్రలు చేసినా తన ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగునే ఉంటాయని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆనంతరం వైహన దారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన సేవా కార్యక్రమాలను ప్రజల్లో తనకున్న ఖ్యాతిని చూసి జీర్ణించుకోని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని. వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లోని తనకు మరింతగా ఆధరణ పెరుగుతుంది. తమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపడతామని ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ తెలిపారు. వేసవి తాపంలో బాటసారు దాహార్తిని తీర్చేందుకు చలివె ంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్. మల్లేష్, మారం ప్రసాద్. షర్ఫుద్దీన్లతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## అడవి లోని వన్య ప్రాణుల దాహార్తి తీరుస్తున్న దావనపల్లి సర్పంచ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 7జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దావనపల్లి గ్రామం ఫారెస్టులో వన్యప్రాణుల కోసం దాహార్తి తీర్చడానికి అడవి లో సిమెంట్ తొట్టెలు కట్టించి అందులో నీళ్లు నింపిన దావనపల్లి గ్రామ సర్పంచ్ మలవత్ ప్రసాద్, ఉప సర్పంచ్ భానోత్ రవి. ఈ సందర్భంగా సర్పంచ్ మాలవతు ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు వన్యప్రాణుల సంరక్షణకు, వేసవిలో వాటి కష్టాలను తగ్గించడానికి ఎంతగానో దోహదపడుతాయాన్నారు. ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరేష్, బీట్ ఆఫీసర్ మహమ్మద్ షేక్ పాషా, దావనపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కుటుంబాలకు డెత్ ఇన్సూరెన్స్ అందించిన జిల్లా ఎస్ పి

### - వెంకటేశం కుటుంబానికి 34 లక్షలు- ఉపేంద్ర చారి కుటుంబానికి 38 లక్షలు అందజేత





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ లో పనిచేసిన లేట్ ఎక్స్ హెచ్.జి 361 ఎస్ వెంకటేశం 07 -12- 2025 న రోడ్డు ప్రమాదంలో మరణించారు. రామన్నపేట్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన ఎక్స్ హెచ్ జి 987 ఉపేంద్ర చారి 09 -10 -2025 న రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ పి సూచనల మేరకు అదనపు ఎస్ పి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ ఐ డి శ్రీనివాస్ ఆర్ ఎస్ ఐ ఎస్ స్వామి కానిస్టేబుల్ బొబ్బిళ్ళ ప్రవీణ్ కుమార్ తక్కువ సమయంలో కృషిచేసి యాక్సిస్ బ్యాంక్ డెత్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి ఉపేంద్ర చారి కుటుంబానికి 38 లక్షలను, ఎస్ వెంకటేశం కుటుంబానికి 34 లక్షల మంజూరు చేయించి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ పి ఆ మొత్తాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు

# నిత్యవసర సరుకులు పంపిణీ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 7

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతలూరు గ్రామంలో గల రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వేడుకల పేరా డబ్బులు వృధా చేసే బదులు అర్హులైన పేదలకి చేతనైనంత సహాయం అందించాలని సూచించారు. నాయకులు భానోత్ రామేష్ మాట్లాడుతూ పేదల పట్ల మానవత్వంతో స్పందిస్తూ గత అనేక సంవత్సరాలుగా కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని సాటి మనిషికి సహాయం చేయాలనుకునే మంచి గుణం ఉండడం హర్షనీయం అని అన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, సుధాకర్, కల్లెం శ్రీనివాస్, చింతకుంట సాయికుమార్, వాసరి రవి, ఇమ్మడి విజయ్ కుమార్, యాచమనేని కిరణ్ బాబు, పడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని మర్యాదపూర్వకంగా కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్

### - గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్రం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,కమిషన్ సభ్యులు ఆనంద్ భారతి లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రజలకు నాణ్యమైన ఆహార సరఫరా, మరియు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అమలు వంటి కీలక అంశాల పై విస్తృతంగా చర్చ జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు సమయానికి ధాన్యం మరియు అవసరమైన వస్తువులు అందేలా తీసుకుంటున్న చర్యలను చైర్మన్ గవర్నర్కు తెలియజేశారు.అదేవిధంగా రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత పెంపు, అవినీతి నివారణ, డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవస్థను మరింత సమర్ధవంతంగా మార్చే అంశాల పై కూడా చర్చించారు.గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, కమిషన్ చేస్తున్న సేవలను అభినందించారు.

## జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తాం పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు.సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు.

# హరీష్ రావు పర్యటన నేపథ్యంలో నవాబుపేటలో ఉద్రిక్తత... BRS నేతల ముందస్తు అరెస్టులు





వార్త మిర్రర్ నవాబ్ పేట్:-

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. నేడు మాజీ మంత్రి హరీష్ రావు పరిగి పర్యటనకు రానున్న నేపథ్యంలో నవాబుపేట మండలంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలువురు దీ=ూ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది.పరిగి మండలంలోని కళాపూర్, రాపోల్ గ్రామాలకు చెందిన రైతులు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో సుమారు 1200 ఎకరాల భూమిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులను పరామర్శించేందుకు హరీష్ రావు పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన పర్యటన సందర్భంగా ఎలాంటి అశాంతి పరిస్థితులు నెలకొనకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో నవాబుపేట మండల దీ=ూ పార్టీ అధ్యక్షులు అంతమోల్ల దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, ఏత్రాజ్ పల్లి సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి లను ఈరోజు ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని నవాబుపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. స్థానికంగా ఈ అరెస్టులపై దీ=ూ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారని, రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి వెళ్లే నేతలను అడ్డుకోవడం అన్యాయమని విమర్శిస్తున్నారు. మరోవైపు పోలీసులు మాత్రం శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేస్తున్నారు.

# పల్లెను పట్టణానికి ధీటుగా తీర్చిదిద్దుతా

## - తాండ్ర సర్పంచ్.. కాయితి ఆశాదీప్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామాన్ని పట్టణానికి ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేయడం తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి తెలిపారు. గ్రామంలో గతంలో ప్రభుత్వం సుమారు 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి రెవిన్యూ లేఅవుట్‌గా ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అయితే, అప్పట్లో ఆ లేఅవుట్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేకుండానే పట్టాలు ఇవ్వడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆ లేఅవుట్‌ను డిటిసిపి (డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) లేఅవుట్‌గా మార్చే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. దీనివల్ల చట్టబద్ధ అనుమతులతో పాటు నాణ్యమైన రోడ్లు, పార్కులు వంటి సదుపాయాలు కల్పించబడతాయని అన్నారు.గ్రామంలో వాటర్ ట్యాంక్, అంగన్వాడీ కేంద్రం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన పట్టాలలో మరణించినవారు లేదా అనర్హులను గుర్తించి వారి స్థానంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఇటీవల గ్రామ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్‌తో ఈ విషయమై చర్చించినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే డిటిసిపి లేఅవుట్ ప్రక్రియ పూర్తి చేసి తహసీల్దార్ ద్వారా ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# పోరండ్ల లో గుండెపోటు తో బాలుడి మృతి..



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 7

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో 3వ తరగతి చదువుతున్న నిశాంత్ అనే 9 ఏళ్ల బాలుడు గుండెపోటుతో మృతి చెందాడు. వ్యవసాయ పొలం వద్ద శివాలయంలో అన్నదానం చేస్తుండగా నిషాంత్ ఒక్కసారి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా..మార్గమధ్యలోనే నిషాంత్ తుదిశ్వాస విడిచాడు. అయితే జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న చంద్రశేఖర్, నవిత దంపతులకు నిషాంత్ ఒక్కగానొక్క కొడుకు కావటం మరింత బాధాకరం.

## చేవాళ్ళ పార్లమెంట్ సభ్యుడు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి తో నే సాధ్యం.



మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి 07 :- గ్రామ అభివృద్ధి -- ప్రజల సంకల్పం, బలమైన నాయకత్వం గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుంది...గ్రామ అభివృద్ధి అంటే కేవలం హామీలు కాదు,అది ప్రజల సమస్యలు అర్థం చేసుకునిస్థిరమైన పరిష్కారాలు చూపించే నాయకత్వం.చేవాళ్ళ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు .ఆయన నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి...ప్రతి రంగంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది...గ్రామ రోడ్ల నిర్మాణం మరియు విస్తరణ,శుద్ధమైన తాగునీటి సౌకర్యాల మెరుగుదల, కాలువలు, డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి,రైతులకు సాగునీటి సదుపాయాలు, పథకాల అమలు,యువతకు. ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి,పాఠశాలలు, ఆసుపత్రుల ఆధునికీకరణ,గ్రామాల్లో పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు ప్రాధాన్యత, మహేశ్వరం మండల్ ఏసీ మోర్చా అధ్యక్షులు గోల్లూరి మాధవ్ అన్నారు: “మన గ్రామ అభివృద్ధి కోసం నిజంగా పని చేసే నాయకుడు. లికొండా విశ్వేశ్వర్ రెడ్డి గారే.

### గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలంటే

ఆయనలాంటి కట్టుబాటు ఉన్న నాయకత్వం అవసరం. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల పురోగతి,అయనతోనే సాధ్యం. “మాటలు కాదు... అభివృద్ధే మా లక్ష్యం”ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి... ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి... ప్రతి రైతు, ప్రతి యువకుడు ఎదగాలి... మన గ్రామాల అభివృద్ధి కోసం మన బలమైన నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారితోనే సాధ్యం!



# ఘనంగా హనుమంతు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 7 :నగరంలో మంగళవారం సాయంత్రం హనుమంతు జన్మదిన వేడుకలు స్నేహితులు, ఆప్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతుకు శాలువా కప్పి, మిఠాయిలు పంచుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్, అడికె రాజు, మహేష్, ప్రశాంత్, సంజీవ్, అలీమ్ భాయ్, తమిళ్ సార్ తదితరులు పాల్గొని హనుమంతుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.




# జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 07

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన హోంగార్డ్ సుర్వి వెంకటేశం కుటుంబానికి రూ.34 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా ఈ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.యాక్సిస్ బ్యాంక్ ద్వారా మంజూరైన ఈ బీమా సాయం కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట కలిగించనుంది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వంతో పాటు బ్యాంకులు అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ టి. శ్రీనివాస్, క్లస్టర్ హెడ్ కొల్లు గోపీకృష్ణ, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ తాళాలతో వాహనాల వేట...

## ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడ్డ వ్యక్తి పట్టివేత....




మాదాపూర్ వార్త మిర్రర్ : మాధాపూర్ పోలీసుల దర్యాప్తులో వరుసగా వాహన దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.3.50 లక్షల విలువైన 7 దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరూర్‌నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు చెందిన వరాల మురళీధర్‌రావు అలియాస్ మురళి (44) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ, ఇళ్ల ముందూ, రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ తాళాలతో లాక్‌లు తెరిచి దొంగతనాలకు పాల్పడేవాడు. మాధాపూర్‌లో చందానాయక్ తండా రోడ్డుపై గస్తీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా సరైన పత్రాలు చూపించలేకపోవడంతో పాటు పారిపోవడానికి యత్నించగా పట్టుకున్నారు. విచారణలో అతడు పలు కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించడంతో హైటెక్ సిటీ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో దాచిన 7 బైకులను స్వాధీనం చేసుకున్నారు. మాధాపూర్, సరూర్‌నగర్, కేపీహెచ్‌బీ, మధురానగర్, భోంగిర్ రూరల్, చెర్లపల్లి, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులను పోలీసులు ఛేదించారు. ఇదే వ్యక్తి గతంలో కూడా బేగంపేట్, అబిడ్స్, నిజామాబాద్, కామారెడ్డి, సైఫాబాద్, గాంధీనగర్, భోంగిరి, మియాపూర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో అనేక దొంగతనాలకు పాల్పడిన నేర చరిత్ర కలిగి ఉన్నట్లు వెల్లడైంది. కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న మాధాపూర్ క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

# చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా చెక్క యాదయ్య..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 07

చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు బక్క కిషన్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తల ఆధ్వర్యం లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాను స్వచ్ఛందంగా అధ్యక్ష పదవికి రాజీనామ చేస్తూ కార్యకర్తల కోరిక మేరకు తన కోరిక మేరకు నూతన అధ్యక్షుడిగా చెక్క యాదయ్యాని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెక్క యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులకు వార్డ్ నెంబర్లకు పెద్దలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్తి కమిటీ అధ్యక్షుడిగా చెక్క యాదయ్య ఉపాధ్యక్షులుగా గౌలికర్ ప్రభాకర్,చిలువేరు ఓం ప్రకాష్,బక్క జగన్ ప్రధాన కార్యదర్శి దోర్నాల ప్రభాకర్, కార్యదర్శులుగా ఎర్రోజు భాస్కరా చారి,నత్తి రవి, బక్క రవి,పాప గళ్ళ కిరణ్, కోశాధికారిగా నత్తి నరేష్, సహాయ కార్యదర్శి నక్క యాదగిరి, బక్క సురేష్ ను ఎన్నుకున్నారు.నూతన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ



కార్యక్రమంలో 1వ వార్డు మెంబర్ బక్క బిక్షపతి,3వ వార్డు మెంబర్ దోర్నాల శ్రీనివాస్ 4వ వార్డు మెంబర్ బక్క కిషన్,6వ వార్డు మెంబర్ చిలువేరు పుష్పలత ఓం ప్రకాష్,మాజీ సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్,బక్క నర్సింహా బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ,ఊదరి రమేష్, బక్క స్వామి గ్రామశాఖ మాజీ కార్యదర్శి, చెక్కరాజు,గ్రామ సీనియర్ నాయకులు సీనియర్ కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సస్పెండ్ అయిన అధికారులు నోరు విప్పాలని బిజెపి వినూత్న నిరసన

**- అవినీతిని వెలికి తీసింది భారతీయ జనతా పార్టీ**

**- అవినీతికి పాల్పడిన ఏ ఒక్క రాజకీయ నాయకుడిని వదిలిపెట్టకూడదు..**



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జోన్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ సర్కిల్‌లో వెలుగులోకి వచ్చిన ?150 కోట్ల భారీ అవినీతి కుంభకోణం రాష్ట్రాన్ని కుదిపేస్తోందని బీజేపీ నేతలు మండిపడ్డారు. డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది అధికారులు సస్పెండ్ కావడం ఈ అవినీతి ఎంత విస్తృతంగా జరిగిందో స్పష్టంగా చూపిస్తోందని అన్నారు మంగళవారం బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో బడంగ్‌పేట్ బీజేపీ క్లస్టర్ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ అవినీతి కేవలం అధికారుల పని కాదు దీని వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన పెద్దల రాజకీయ ఆశీర్వాదం ఉంది. అసలు నేరస్థులు బయటపడాలి అని డిమాండ్ చేశారు.బీజేపీ కార్పొరేటర్లు ఈ అవినీతిలో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ దోషులు బయటపడతారనే భయంతో బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా బడంగ్‌పేట్ నగర పంచాయతీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ దాకా అవినీతి నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని, ఈ దోపిడీపై మొదటి నుంచి బీజేపీనే పోరాటం చేస్తోందని తెలిపారు. ఇకపై ఈ పోరాటం మరింత తీవ్రంగా ఉంటుందని, అవినీతి చేసిన ఒక్క నాయకుడినైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు.బడంగ్‌పేట్ సర్కిల్‌లో కాంట్రాక్టర్లు పని చేయకుండానే టెండర్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని, బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాత బాత్రూంలకు పైపై మరమ్మతులు చేసి రూ.40 లక్షలు మింగేశారని ఆరోపించారు ఈ అవినీతి బాగోతం బయటపడటానికి బీజేపీ ఇచ్చిన ఫిర్యాదులే కారణం. లేదంటే ఈ దోపిడీ ఇంకా కొనసాగుతూనే ఉండేది” అని ఆయన పేర్కొన్నారు.ఈ కేసును సిట్/సిబిఐతో విచారణ చేయాలి సంబంధిత రాజకీయ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ప్రజల డబ్బు పూర్తిగా రికవరీ చేయాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి గడ్డం లక్ష్మారెడ్డి దడిగ శంకర్ క్లస్టర్ 2 అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి మీర్పేట్ క్లస్టర్ వన్ అధ్యక్షులు బిక్షపతి చారి మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి నడికుడ యాదగిరి గుర్రం మల్లారెడ్డి పి. శ్రీనివాస్ రెడ్డి ,ఎన్ శ్రీనివాస్ రెడ్డివై భాస్కర్ రెడ్డి కె ప్రకాష్ రెడ్డి రేసు నరసింహారెడ్డి నీల రవి నాయక్ ఐలేష్ యాదవ్ జె మధుసూదన్ రెడ్డి పి లక్ష్మణ్ ఎం అంజిరెడ్డి పి పుల్లారెడ్డి నిమ్మల రవికాంత్ గౌడ్ లోకం ముదిరాజ్ లాలా సందీప్ రమావత్ రవి నాయక్ రవీందర్ రెడ్డి కె మురళీధర్ రెడ్డి శురకర్ణ రెడ్డి మంత్రి కృష్ణ మారుతి రెడ్డి పోరెడ్డి నితిన్ బంగారు రాహుల్ భరత్ మంత్రి శ్రీధర్ రామాచారి యాదిరెడ్డి అరవింద్ మల్లేష్ ఆంజనేయులు కిరణ్ రాజ్ పాశం శివ బడంగ్పేట్ సర్కిల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిగ్ న్యూస్.. చమురు ధరలు ఢమాల్..

# ట్రంప్ కీలక ప్రకటనతో ప్రపంచ దేశాలకు బిగ్ రిలీఫ్..




ఆకాశాన్నంటుతున్న చమురు ధరలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. యుద్ధ మేఘాలు కమ్ముకున్న పశ్చిమ ఆసియాలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ఇరాన్ మధ్య కుదిరిన సీజ్ ఫైర్ ఒప్పందం.. గ్లోబల్ మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేసింది. ముడి చమురు ధరలు ఏకంగా 15 శాతం కుప్పకూలాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడం వల్ల మనకేంటి లాభం..? అనేది తెలుసుకుందాం..బిగ్ న్యూస్.. చమురు ధరలు ఢమాల్.. ట్రంప్ కీలక ప్రకటనతో ప్రపంచ దేశాలకు బిగ్ రిలీఫ్..గత కొంతకాలంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలను వణికించగా.. ఇవాళ్టి ట్రంప్ కీలక ప్రకటన ఇంధన మార్కెట్‌కు భారీ ఊరటనిచ్చింది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్న అమెరికా, ఇరాన్‌ల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ చారిత్రాత్మక పరిణామంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా 15 శాతం మేర కుప్పకూలాయి. రెండు వారాల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వెంటనే ప్రపంచ మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ సుమారు 15.19శాతం తగ్గి, బ్యారెల్‌కు 92.67డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ 15.02శాతం తగ్గి, బ్యారెల్‌కు 96.03 డాలర్ల వద్దకు చేరుకుంది. వంద డాలర్ల మార్కును దాటి ఆకాశాన్నంటుతున్న ధరలు ఒక్కసారిగా దిగిరావడం చమురు దిగుమతి చేసుకునే దేశాలకు పెద్ద ఊరటనిచ్చే అంశం.హోర్ముజ్ జలసంధి ఓపెన్‌చమురు ధరలు తగ్గడానికి ప్రధాన కారణం హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని ఇరాన్ తీసుకున్న నిర్ణయం. ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాలో దాదాపు 20 శాతం వాటా ఈ జలమార్గం ద్వారానే జరుగుతుంది. యుద్ధ భయంతో నిలిచిపోయిన ఈ సరఫరా మార్గాన్ని తాత్కాలికంగా పునరుద్ధరించడానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అంగీకరించడంతో సరఫరా గొలుసు పుంజుకుంటుందనే ఆశలు చిగురించాయి.ట్రంప్ కీలక ప్రకటనఈ ఉద్రిక్తతలను తగ్గించడంలో పాకిస్థాన్ కీలక మధ్యవర్తిత్వం వహించడం గమనార్హం. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. నౌకల సురక్షిత ప్రయాణానికి హామీ ఇస్తూనే, కొన్ని సాంకేతిక పరిమితులను అమలు చేస్తామని తెలిపింది. ఈ ఒప్పందం కేవలం అమెరికా-ఇరాన్ మధ్యే కాకుండా లెబనాన్‌లో ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య జరుగుతున్న పోరుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు భావిస్తున్నారు.స్థిరత్వం దిశగా ఇంధన మార్కెట్ ఫిబ్రవరి నుంచి చమురు మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితికి ఈ ఒప్పందంతో తెరపడింది. ఏప్రిల్‌లో రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల ఉత్పత్తి దెబ్బతింటుందని అంచనా వేసిన తరుణంలో, ఈ కాల్పుల విరమణ వార్త ధరలను అదుపులోకి తెచ్చింది. రాబోయే రెండు వారాల పాటు ఈ ఒప్పందం సజావుగా సాగితే అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు మరింత స్థిరపడే అవకాశం ఉంది.పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్న అమెరికా, ఇరాన్‌ల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ చారిత్రాత్మక పరిణామంతో

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా 15 శాతం మేర కుప్పకూలాయి. రెండు వారాల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వెంటనే ప్రపంచ మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ సుమారు 15.19శాతం తగ్గి, బ్యారెల్‌కు 92.67డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ 15.02శాతం తగ్గి, బ్యారెల్‌కు 96.03 డాలర్ల వద్దకు చేరుకుంది. వంద డాలర్ల మార్కును దాటి ఆకాశాన్నంటుతున్న ధరలు ఒక్కసారిగా దిగిరావడం చమురు దిగుమతి చేసుకునే దేశాలకు పెద్ద ఊరటనిచ్చే అంశం.హోర్ముజ్ జలసంధి ఓపెన్‌చమురు ధరలు తగ్గడానికి ప్రధాన కారణం హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని ఇరాన్ తీసుకున్న నిర్ణయం. ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీ సరఫరాలో దాదాపు 20 శాతం వాటా ఈ జలమార్గం ద్వారానే జరుగుతుంది. యుద్ధ భయంతో నిలిచిపోయిన ఈ సరఫరా మార్గాన్ని తాత్కాలికంగా పునరుద్ధరించడానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అంగీకరించడంతో సరఫరా గొలుసు పుంజుకుంటుందనే ఆశలు చిగురించాయి.ట్రంప్ కీలక ప్రకటనఈ ఉద్రిక్తతలను తగ్గించడంలో పాకిస్థాన్ కీలక మధ్యవర్తిత్వం వహించడం గమనార్హం. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. నౌకల సురక్షిత ప్రయాణానికి హామీ ఇస్తూనే, కొన్ని సాంకేతిక పరిమితులను అమలు చేస్తామని తెలిపింది. ఈ ఒప్పందం కేవలం అమెరికా-ఇరాన్ మధ్యే కాకుండా లెబనాన్‌లో ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య జరుగుతున్న పోరుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు భావిస్తున్నారు.స్థిరత్వం దిశగా ఇంధన మార్కెట్ ఫిబ్రవరి నుంచి చమురు మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితికి ఈ ఒప్పందంతో తెరపడింది. ఏప్రిల్‌లో రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల ఉత్పత్తి దెబ్బతింటుందని అంచనా వేసిన తరుణంలో, ఈ కాల్పుల విరమణ వార్త ధరలను అదుపులోకి తెచ్చింది. రాబోయే రెండు వారాల పాటు ఈ ఒప్పందం సజావుగా సాగితే అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు మరింత స్థిరపడే అవకాశం ఉంది.